చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- న్యాయవిజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్‌జడ్జి శ్రీదేవి

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీదేవి

కల్వకుర్తి, సెప్టెంబర్ 21 : చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కల్వకుర్తి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్‌జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యా హక్కుచట్టం, బాలలహక్కుచట్టం, ర్యాగింగ్‌వంటి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశానుసారం విద్యాసంస్థలలో తరుచూ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగిస్తున్నామని న్యాయ మూర్తి తెలిపారు. నేరప్రవృత్తి గతంలో కంటే ఎక్కువైనేపథ్యంలో విద్యార్థులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్ధేశించుకుని విజయం సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరమణ, న్యాయవాదులు రాంగోపాల్, నాగరాజు, మల్లేశ్, శ్రీను, జంగయ్య, కోర్టు సూపరింటెండెంట్ ఆనంద్, శివకుమార కేశవ్, శరత్‌గౌడ్, జగన్, మల్లేశ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విధుల నిర్లక్ష్యం చేయరాదు

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో గోవిందరాజు

- డీఈవో గోవిందరాజు

చారకొండ, సెప్టెంబర్ 21 : ఉపాధ్యాయులు తమ విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఈవో గోవిందరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో జెడ్పీఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేసి మధ్యాహ్న భోజనంతో పాటు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి, విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలన్నారు. పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులు వందశాతం హాజరు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థుల సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రమాణాలను మెరుగుపడే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయనవెంట ఎంఈవో శంకర్‌నాయక్, జీహెచ్ ఎం భగవాన్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

విద్యార్థులకు సూచనలు చేస్తున్న సైకాలజిస్టు శ్రీనివాస్

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 21 : విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే ఉన్నత స్థానానికి చేరుకుంటారని సైకాలజిస్టు శ్రీనివాస్ సూచించారు. శనివారం స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో సైకాలజిస్టు శ్రీనివాస్ విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత, ఏకాగ్రతతో ఏ విధంగా చదవాలో, చదివింది సరిగ్గా గుర్తుండడానికి ఎలాంటి పద్ధతులు పాటించాలి, పరీక్షలు అంటే భయం లేకుండా ఏవిధంగా ప్రిపేర్‌కావాలో క్లుప్తంగా వివరించారు. విద్యార్థులకు జీవితంలో వివిధ సమస్యల వల్ల వచ్చే ఒత్తిడిని తట్టుకొని ఏ విధంగా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్ళాలో వివరించారు. ఈ సందర్భంగా సైకాలజిస్టును కళాశాల యాజమాన్యం సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుప్రజాత, అధ్యాపకులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు, రామారావు, రవీందర్‌రెడ్డి, స్వర్ణలత, యాదయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

23న 'చలో సంక్షేమ భవన్' జయప్రదం చేయాలి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 21 : హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 23న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సంక్షేమభవన్ ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందని కులవివక్ష వ్యతిరేక పోరాటసంఘం అధ్యక్షుడు కాశన్న తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో పోస్టర్లను ఆవిష్కరించారు. 2017లో పెంచి మెస్‌చార్జీల ధరలతో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నేడు ఉన్న నిత్యావసరాల ధరలు అధికంగా ఉండడం వల్ల విద్యార్థులకు మెనూప్రకారం భోజనం అందించడం లేదన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
★I, K.DURGA, D/o. K.Venkatesh, 19 years, H.No. 18-141, Sanjay Nagar Colony, Nagarkurnool Mandal & Dist., T.S-509 209 (wrong DOB 01-01-2005) shall henceforth be known as KALWALA KANAKA DURGA MAHALAXMI, D/o. Kalwala Venkatesh, 19 years (as per SSC Memo Marks correct DOB: 31-12-2005).
NT-1317

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కొండాలక్ష్మణ్ జీవితం ఆదర్శనీయం

కల్వకుర్తి తాసీల్దార్ కార్యాలయం ఎదుట నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, నేతలు

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 21 : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధన కోసం తన మంత్రిపదవిని త్యజించిన కొండాలక్ష్మణ్ బాపూజీ జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని ఆయన సేవలకు గుర్తిం పూ హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పైన కొండాలక్ష్మణ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భక్త మార్కండేయ సేవాసమితి కల్వకుర్తి అధ్యక్షుడు నాగుల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణ పద్మశాలీ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం బాపూజీ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటుచేసి జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలోని బీసీ సబ్‌ప్లాన్ తాలూకా కమిటీ అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన బాపూజీ వర్ధంతి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, మాజీసర్పంచ్ ఆనంద్‌కుమార్‌తో పాటుగా పలువురు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. బాపూజీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పాండయ్య, జంగయ్య, రమేశ్, కేవీ, నారాయణ, ఆంజనేయులు, వెంకటేశ్, ఆనంద్, నర్సింహ, శ్రీకాంత్, మహేశ్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తి.. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో

బాపూజీ జీవితం ఆదర్శప్రాయం

కొల్లాపూర్, సెప్టెంబర్ 21 : స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శప్రాయమని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తన జీవితాన్ని మొత్తం సమాజ సేవ కోసం వెచ్చించిన గొప్పనాయకుడన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.



ఊర్కొండ : బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఊర్కొండలో..

ఊర్కొండ, సెప్టెంబర్ 21 : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శనివారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కొండాలక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనువాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్‌మీడియా అధ్యక్షుడు అక్బర్, దారగోపాల్, ఖాదర్, నజీర్, నవీన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే తల్లీబిడ్డకు ఆరోగ్యం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 21 : తల్లిబిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం అమృతం లాంటిదని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణమాసం కార్యక్రమంలో భాగంగా క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను కల్పిస్తుందన్నారు. జిల్లా శిశు, సంక్షేమ శాఖఅధికారిణి రాజేశ్వరీ మాట్లాడుతూ పోషణ అభియాన్ కార్యక్రమంలో గర్భిణులకు శ్రీమంతాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, సీడీపీవో లక్ష్మి, ఏసీడీపీవో కమల, డీసీ విజ్జాన్, ప్రదీప్, ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్, ఏసీడీపీవో కమల, సూపర్‌వైజర్లు టీచర్‌లు, గర్భిణులు పాల్గొన్నారు.

అచ్చంపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉమ్మాపూర్‌లో..

వంగూరు, సెప్టెంబర్ 21 : మండలంలోని ఉమ్మాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన హెల్త్‌సూపర్‌వైజర్ పద్మ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల అందిస్తున్న పోషకాహార పదార్థాలను చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందించాలని కోరారు. పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందన్నారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఈశ్వరమ్మ, పుష్పలత, ఏఎన్ఎం లక్ష్మి, ప్రియాంక పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

పెంట్లవెల్లి, సెప్టెంబర్ 21 : మండలంలోని కొండూరు, శింగవరం, పెంట్లవెల్లి గ్రామాలతో పాటు, జటప్రోల్ వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ జయంతి శనివారం హెచ్చరించారు. కొద్ది రోజులుగా కొండూరు సమీపంలోని వాగునుంచి కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న విషయం తనదృష్టికి రావడంతో తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకోవడంతో అక్కడి నుంచి ఇసుక మాఫియా దళారులు పరారయ్యారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

క్యాంటీన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

బిజినేపల్లి, సెప్టెంబర్ 21 : బిజినేపల్లిలో క్యాంటీన్ ఏర్పాటుకోసం శనివారం డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెర్ప్ ద్వారా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బిజినేపల్లిలో క్యాంటీన్ ఏర్పాటుకోసం స్థలాన్ని పరిశీలించామని, త్వరలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఖతాలప్ప, ఏపీఎం రజిత ఉన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

చారకొండ, సెప్టెంబర్ 21 : గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. శనివారం మండలంలోని సిరుసనగుడ్లలో గ్రామ పంచాయతీ రికార్డులు, నర్సరీ, పోలింగ్‌కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగ్గురికి రిమాండ్

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 21 : వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. మారేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు దాడి చేశారని, ఈ సంఘటనలో బాధితుడి ఫిర్యాదు మేరకు గత నెలలో కేసునమోదు చేసినట్లు ఆయన తెలిపారు. దీనిపై ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రతిఒక్కరూ స్వచ్ఛత పాటించాలి

ఊర్కొండ, సెప్టెంబర్ 21 : ప్రతిఒక్కరూ స్వచ్ఛత పాటించాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్నిగ్రామ పంచాయతీల్లో నీటి ట్యాంకులను శుభ్రం చేయించడంతో పాటు నీటిని క్లోరినేషన్ చేయాలన్నారు. అనంతరం ఊర్కొండ నర్సరీని తనిఖీ చేశారు.

గ్యాస్‌పత్రాల పంపిణీ

బల్మూర, సెప్టెంబర్ 21 : మండలంలోని జీనుకుంట గ్రామంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు మహాలక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ రూ.500ల పత్రాలను పంపిణీ శనివారం చేశారు. ఈ కార్యక్రమంలో శివ గౌడ్ మాజీ సర్పంచులు కృష్ణయ్య, శ్రీనుగౌడ్, గోపాల్రావు, సుదర్శన్ పాల్గొన్నారు.

నాటుకోళ్ల పెంపకం పరిశీలన

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 21 : మండలంలోని గుమ్మకొండ గ్రామంలో స్త్రీనిధి ద్వారా మహిళాసంఘాల సభ్యులకు ఇస్తున్న రుణంలో భాగంగా నాటుకోళ్ల యూనిట్‌ను అధికారులు పరిశీలించారు. ఆర్ఎం మహేందర్ కుమార్, ఐకేపీ డీపీఎం సుధాకర్ శనివారం తనిఖీ చేశారు. మదర్ యూనిట్‌లో భాగంగా గ్రామానికి చెందిన బాలమ్మకు రూ.3లక్షల రుణం అందించామన్నారు. కార్యక్రమంలో సీసీ తిరుపతమ్మ, వీవోఏ అరుణ ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో త్తాచాటాలి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 21 : విద్యార్థులు విద్యతోపాటుగా క్రీడల్లో తమ సత్తాను చాటాలని డీఈవో గోవిందరాజులు, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో, మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ శారీరక మానసిక ఉల్లాసంతో పాటు క్రీడలతో స్నేహ సంబంధాలు బలపడతాయన్నారు. క్రీడల్లో సత్తాను చాటి జాతీయస్థాయిలో ఉన్నతంగా ఎదిగిన వారు చాలా మంది క్రీడాకారులున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. కల్వకుర్తి అంటేనే క్రీడాకారులకు నిలయమని క్రీడలలో ప్రతిభను చాటాలన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ అండర్-14, అండర్-17 విభాగాలకు పట్టణం, మండలంలోని ఆయా పాఠశాలల నుంచి 350 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 146మంది విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ యాదయ్య గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రసూన, ఎస్‌జీఎఫ్ డివిజన్ అధ్యక్షుడు యాదయ్యగౌడ్, కార్యదర్శి ప్రకాశ్, కోశాధికారి పురణ్‌చంద్, పీడీలు మోహన్, జగన్, ప్రసాద్, అంజి, రమేశ్, శారద ఉన్నారు.

పిల్లల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధచూపాలి

మాట్లాడుతున్న జీహెచ్ఎం బషీర్‌అహ్మద్

లింగాల, సెప్టెంబర్ 21 : తల్లిదండ్రులు తమపిల్లల చదువులపై శ్రద్ధచూపాలని జీహెచ్ఎం బషీర్‌అహ్మద్ అన్నారు. శనివారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎం మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాలకు వచ్చిపోయేవరకు మాత్రమే ఉపాధ్యాయుల ఆధీనంలో ఉంటారని, ఇంటికి చేరుకున్నాక పిల్లలబాధ్యత తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 21 : అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం నందకిశోర్‌యాదవ్ మాట్లాడుతూ ఇటీవల వర్షాలతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు 70మంది హాజరుకావడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 21: మండలంలోని వెన్నచర్ల, చంద్రకల్, పెద్దకొత్తపల్లి, నక్కలపల్లి తదితర పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం నందకిశోర్‌యాదవ్ మాట్లాడుతూ ఇటీవల వర్షాలతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఉప్పునుంతలలో భారీ వర్షం

ఉప్పునుంతల, సెప్టెంబర్ 21 : మండలంలోని ఉప్పునుంతల, సదగోడు, మొల్గర, కంసానిపల్లి తిర్మలాపుర్, పెద్దాపూర్, ఉప్పునుంతల తదితర గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. వర్షం కురవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పత్తిచేళ్లకు వర్షం ఎంతగానో ఉపయోగపడుతుంది. సుమారు గంటసేపు భారీగా వర్షం పడడంతో కాల్వల నుంచి చేరువుల్లోకి వర్షం నీరు చేరింది.

ఉప్పునుంతలలో పడుతున్న వర్షం

మృతి చెందిన పాడిఆవు వద్ద రైతు దంపతులు

పిడుగుపాటుకు ఆవు మృతి

చారకొండ, సెప్టెంబర్ 21 : మండలంలోని జూపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్లపల్లి గ్రామంలో రైతు మాధవ రెడ్డికి చెందిన పాడి ఆవు వ్యవసాయ పొలంలో మేత మేస్తుండగా శనివారం ఉరుములు, మెరుపులతో వర్షంలో పిడుగుపడి పాడిఆవు అక్కడిక్కడే మృతి చెందింది. పాడి ఆవు విలువ రూ.90 వేలు ఉంటుందని బాధిత రైతు పేర్కొన్నారు. తనకు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి

ప్రతిచిన్నారికీ వ్యాక్సిన్ వేయాలి

బిజినేపల్లి, సెప్టెంబర్ 21 : ప్రతిచిన్నారికి వ్యాక్సిన్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్ నాయక్ స్థానిక అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని లింగసానిపల్లి, కారుకొండ గ్రామాల్లో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని తనిఖీచేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లు, వ్యాక్సినేషన్ జాబితాలో ఉన్న ప్రతిచిన్నారికి సెంటర్‌లో వ్యాక్సినేషన్ వేయాలని, వారి వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పొందుపర్చాలన్నారు. కార్యక్రమంలో కుమార్, రాజేశ్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు ఉన్నారు.

ప్లేట్‌లెట్స్ అందజేత

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 21 : డెంగ్యూతో బాధపడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న కొల్లాపూర్‌కు చెందిన రాధ అనే మహిళకు రెండో రోజు శనివారం మండల పరిధిలోని దేశిటిక్యాలకు చెందిన ఆంజనేయులు ప్లేట్‌లెట్స్ ఇచ్చాడు. అత్యవసర సమయంలో ప్లెట్‌లెట్స్ అందజేస్తున్న యువత పలువురు అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి రమేశ్, యూత్ కన్వీనర్ కుమార్, కృష్ణారావు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ బీమా చేసుకోవాలి

మాట్లాడుతున్న తపాలా బ్యాంకు మేనేజర్

కోడేరు, సెప్టెంబర్ 21 : ప్రతిఒక్కరూ ప్రమాదబీమా చేసుకోవాలని నాగర్‌కర్నూల్ తపాలాబ్యాంకు మేనేజర్ యశశ్వీప్రసాద్ అన్నారు. మండలంలోని పసుపులలో శనివారం తపాలా పొదుపు బీమా సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేవలం రూ.520లకే రూ.10లక్షలు, అదేవిధంగా రూ.799లకే రూ.15లక్షల బీమా సౌకర్యం పొందవచ్చని సూచించారు. జిల్లాలో ఈ పథకాల కింద సుమారు 10 కుటుంబాలకు పరిహారం చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో తపాలాసిబ్బంది జగన్, వనజ, గోపాల్ రావు, శశింధర్, మాజీసర్పంచ్ మల్లయ్య, విండో డైరెక్టర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 21 : అచ్చంపేట పట్టణంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ దుర్గా నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 3వ తేదీనుంచి 12 వ తేదీ వరకు ఉదయం 8గంటలకు గణపతి పూజతో ప్రారంభమై రాత్రి 8: 30లకు మహానివేదన, మంగళహారతి, మంత్ర పుష్పంతో ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలరాజు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లక్ష్మినారాయణ, గోవింద్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్‌కు సన్మానం

మార్కెట్ చైర్మన్‌ను సన్మానిస్తున్న గిరిజన సంఘం నాయకులు

ఉప్పునుంతల, సెప్టెంబర్ 21 : అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్‌గా రజిత మల్లేశ్, డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణలను శనివారం మండలంలోని దేవదారికుంట తండాకు చెందిన గిరిజన సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రతన్‌సింగ్, చందర్, శక్రూనాయక్, తుకారాం, గోవిందనాయక్, లక్ష్మణ్, హన్మంత్, రవీందర్, సరియా, మోహన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించుకోవాలి

వెల్దండ, సెప్టెంబర్ 21 : మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొత్రగ్రామ పరిధిలో హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్‌జీ, కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు ఉన్నారు.

తాసీల్దార్‌కు సన్మానం